# విజయవాటిక

**పి.శోభాదేవి**




**ఆంధ్రభూమి కథలపోటీలో ఎంపికైన కథ**

''విజయవాడ నుంచి గుంటూరుకి రెండు టిక్కెట్లు ముప్పై రూపాయలా? నీకిచ్చింది యాభై రూపాయల నోటు కదా!'' ఇంకా ఏదో అనబోతూ ఉంది సుశీల.

హేమలత గట్టిగా అంది. ''అమ్మా! అతనికి డబ్బులివ్వు. ట్రైను కదలిపోయింది చూడు''

''అయ్యో! అవునూ, ఎంతివ్వాలి నాయనా?'' రైలు కిటికీ చువ్వలు పట్టుకుని నడుస్తున్న కూలీని అడిగింది.

''ఎంతో కొంత ఇయ్యమ్మా!'' రైలు బాగా వేగం పుంజుకుంది. పది రూపాయల నోటు కోసం హేండ్‌బేగు అంతా గాలించినా దొరకలేదు; సిగ్నల్‌పోల్ వరకూ వచ్చిన కూలీ అక్కడ ఆగిపోయాడు. రైలు ముందుకు దూసుకుపోయింది.

పెద్దగా వినబడిన రైలుకూత ''చూశావా మరి! ఇంకెప్పుడూ అజాగ్రత్తగా ఉండకు'' అంది, విన్నవారినుద్దేశించి.

ఇంతలో ఇంకేదో రైలు వచ్చి స్టేషనులో ఆగింది. అందులో దిగే ప్రయాణికుల సామాను మోయటానికి అటువైపు వెళ్లాడు ఆ కూలీ.

అతని పేరు రాముడు. ఇరవైయేళ్ళుంటాయి. జరిగిన విషయం ఇదీ, కలకత్తా నుండి మద్రాసుకు వెళ్తున్న హౌరా మెయిలు గంటలేటుగా వచ్చి రెండో నెంబరు ప్లాట్‌ఫారంమీద ఆగింది. అసలే గంటసేపు నుంచి ఎదురుచూస్తూ విసుగ్గా ఉన్న ప్రయాణికులు, దిగేవాళ్లని దిగనీయకుండా లోపలికి తోస్తున్నట్లు తమ పెట్టెలూ సంచీలూ పట్టుకుని దారికి అడ్డం పడిపోతున్నారు. రైలు లేటుగా వచ్చిందని ఆగవలసిన సమయం తగ్గిపోతుందని కూడా అనుకుంటూ ఉండవచ్చు.

ఒక పెద్ద సూటుకేసు పట్టుకుని ఒకామె కంపార్టుమెంటు గుమ్మం దగ్గర అవస్థపడుతూ ఉండటం రాముడు చూశాడు. ఆవిడ చేతిలో ఉన్న పెట్టె అందుకున్నాడు. ఆవిడ దిగింది. ఆవిడ వెనక ఉన్న హేమలత కూడా చేతిలోని సంచితో కిందికి దిగింది. ఇద్దరి ముఖాలు అలసిపోయి ఉన్నాయి. పెద్దావిడ ముఖం మరీ వాడిపోయి ఉంది.

''అమ్మా! ఎక్కడికెళ్లాలి? ఊళ్లోకా! రిక్షా స్టాండుకి వెళదామా?'' అక్కరగా అడిగాడు రాముడు.

సమాధానంగా ''గుంటూరు బండి ఉందా, వెళ్లిపోయిందా?'' ఆత్రుతగా అడిగింది.

''అయిదు నిమిషాలే టైముంది, రండమ్మా! ఏడో నెంబరు ప్లాట్‌ఫారం మీదుంది. పెట్టే బెడ్డింగూ నెత్తిమీద పెట్టుకుని బ్రిడ్జి ఎక్కాడు. మెట్లెక్కుతూ బ్రిడ్జీమీద నడుస్తూ, తాము వస్తున్నాము కదా అని వెనక్కి వెనక్కి తిరిగి చూస్తూ నడుస్తున్న ఆ కూలీ ఆపద్బాంధవుడిలాగా కనబడ్డాడు వాళ్లకి. ఏడో నెంబరు ప్లాట్‌ఫారం మీదున్న గుంటూరు బండిలోకి ఎక్కి కూర్చునేటప్పటికి ఆవిడకి వగర్పు వచ్చేసింది. బెర్తుకింద పెట్టె పెట్టేసి డబ్బులకోసం నిలబడ్డాడు. ఇంతలో ఆవిడ కెవ్వుమని కేక పెట్టింది. ''అయ్యో! టిక్కెట్టు కొనలేదే, హౌరానుంచి విజయవాడ వరకే ఈ టిక్కెట్టు!''

''గుంటూరుకి రెండు టిక్కెట్లే కదమ్మా? నేను తెస్తానులెండమ్మా!'' పరుగెత్తాడు రైలుపట్టాల మీంచి రాముడు.

''అయ్యో! డబ్బులు తీసుకోకుండా వెళ్లాడే టిక్కెట్లకి..'' హేమలత అనుకుంది. అలాంటి సందర్భాల్లో సెకండ్లు కూడా లెక్కకి వస్తాయి. ఆతృతగా కిటికీలోంచి చూస్తున్నారు తల్లీకూతుళ్లిద్దరూ.

''మచిలీపట్టణం నుంచి గుంటూరుకి వెళ్లవలసిన బండి ఏడవ నెంబరు ప్లాట్‌ఫారం మీద బయలుదేరుటకు సిద్ధముగానున్నది'' వినిపించింది. ఇంకోమారు ఇంగ్లీషులో వినిపించింది. ఒక నిమిషం తరువాత హిందీలో చెప్తూ ఉండగానే రైలు కదిలింది.

పరుగు పరుగున వచ్చి రెండు టిక్కెట్లు కిటికీలోంచి జాపిన ఆవిడ చేతిలో పెట్టాడు, ఆయాసపడుతూ. ఆ చేత్తోనే తనకివ్వాల్సిన పైసలు ఇస్తుంది అనుకున్నాడు. కానీ రైలు వెళ్లిపోయింది. కూలీ డబ్బులు దొరక్కపోవటమే కాదు వాళ్లకి టిక్కెట్లు కూడా తనే కొని ఇచ్చాడు. కాస్త నవ్వు కూడా వచ్చింది అతనికి జరిగినదానికి. నలబై దగ్గర పడుతున్న ఆవిడ అమాయకమైన ముఖం, ఆ ముఖంపైన అలసట, ఆదుర్దా - చెమటకి కరిగి కారిపోతూ ఉన్న కుంకుమా- రాముని మనసులో మృదువైన స్పందన కలిగింది.

'మా అమ్మకైతే నేను ఈ మాత్రం చెయ్యనా!' అనుకున్నాడు.

రాముడు తన కన్నతల్లిని చూడలేదు. అతనికి జ్ఞానం వచ్చినప్పటికే ఆమె ఈ లోకాన్ని విడిచిపెట్టింది. అమ్మలందరి ముఖాల్లోనూ తన అమ్మని వెదుక్కోవడం రాముడికి అలవాటైపోయింది.

కొత్తగా స్టేషనులో ఆగిన రైలు దగ్గరకి గబగబా నడిచాడు.


కదిలిన రైలులో-

''అమ్మా! నాన్నగారు ఎన్నిమాట్లు చెప్పారమ్మా? ప్రయాణంలో చిల్లర ఉంచుకోవాలనీ, డబ్బులు అందుబాటులో పెట్టుకోవాలనీనూ? పాపం! ఆ కూలీ అలా పరుగెత్తుకొని వెళ్ళి టిక్కెట్లు తెచ్చినందుకు ఎంతోకొంత అదనంగా

ఇవ్వటంపోయి అసలు కూలీయే ఇవ్వలేదు, పైగా మనకి టిక్కెట్లు అతని డబ్బుతోనే తెచ్చాడు. నువ్వు యాభై ఇచ్చానంటావేమిటి? పాపం పొద్దున్నే లేచి ఎవరి ముఖం చూశాడో ఏమో! ఉన్నది కాస్తా మనకిచ్చేసి ఉట్టి చేతులు మిగుల్చుకున్నాడు'' బాధపడుతూ వాపోయింది హేమలత.

మళ్లీ అంది ''వస్తున్నాడా? తెస్తున్నాడా టిక్కెట్లు అని చేతులు చాచి కూర్చున్నప్పుడు డబ్బులు తీసి పట్టుకొని ఉండవచ్చునుకదా! చూడు, టిక్కెట్లు కలెక్టర్ చెకింగుకి వస్తున్నాడు. మనిద్దర్నీ ట్రైనులోంచి దింపేయ్యటమైనా లేకపోతే మూడురెట్లు ఫైను వెయ్యటమైనా జరిగి ఉండేది; అతను మనల్ని ఆదుకున్నాడు. మనమో! అతనికి డబ్బులివ్వకుండా ఎగ్గొట్టేశాం'' జరిగిన పొరపాటు దిద్దుకోలేనిదని తెలిసి హేమలత బాధపడుతూనే ఉంది. ఆవిడ అపరాధిలా తలవంచుకుంది. ఇలాంటి ప్రయాణాలు అలవాటులేదామెకి. గాభరాలో డబ్బు తీసిపెట్టు కోవాలని తోచలేదు.

భర్తకి ఆఫీసులో అనుకోకుండా ముఖ్యమైన పని ఎదురవటం వలన సుశీల ఒక్కత్తే కూతురితో బయలుదేరింది. గుంటూరులో ఆమె అన్నగారు ఉన్నారు. పెళ్లి వయసు వచ్చిన హేమలతకి ఒక మంచి సంబంధం చూశాడు ఆయన. పెళ్లిచూపులు తమ యింట్లోనే ఏర్పాటు చేశాడు. బావగారు రాకపోయినా ఫర్వాలేదు, పిల్లని తీసుకుని రమ్మని చెల్లెలికి ఫోను చెయ్యటంతో ఆవిడ బయలుదేరింది.





★ ★ ★

రైలు విజయవాడని సమీపించింది. క్రిష్ణమ్మా దుర్గమ్మా భానుమూర్తికి పినతల్లీ పెదతల్లీ లాగానే పరిచయం. భానుమూర్తికే కాదు మనసులో తడి ఎండని లక్షలమందికీ అదే పరిచయం. క్రిష్ణానది మీద బ్రిటీషువారు కట్టించిన బ్రిడ్జికి స్వతంత్ర భారతి రూపొందించుకున్న ఆనకట్టకీ తోడుగా మరొక రైల్వే బ్రిడ్జి. దశాబ్దాల కృషీ, కోట్ల రూపాయల ఖర్చూ ఎంతోమంది చేతులనీ మరెంతోమంది మేధస్సునీ పొందికగా సమన్వయం చేసి సృష్టించిన వంతెనమీద నడుస్తున్న రైళ్లలోని ప్రయాణికులు పసుపూ కుంకుమా చిల్లర నాణేలూ క్రిష్ణానదిలోకి విసురుతారు. జీవనానికి ఆధారమై జీవనం అదే పేరుకి అర్థమైన నీటిపట్ల పూజ్యభావం మనుగడకి అవసరమైన మనోలాలిత్యం. సముద్రంలో లీనం కాబోయే జలరాశిని అనురోధించి పంటలు పండించి కడుపు నింపుకుంటామంటే కాదనలేక కట్టుబడిన క్రిష్ణమ్మకి చేతులు జోడించాడు భానుమూర్తి. చిన్నప్పుడు తాతగారి ఊరికి వెళ్లినప్పుడు జోడించినట్లే ఇద్దరి మనుమలకి తాతగా ఇప్పుడూ జోడించి నమస్కరించాడు. చిన్ననాటి నమస్కారంలో ముగ్ధత్వమూ ప్రేమా ఉంటే ఈనాటి నమస్కృతిలో కృతజ్ఞతా భక్తి నిండి ఉన్నాయి.

విజయవాడలో నాగపూర్ మెయిల్ ఆగింది. రాత్రి పదకొండుగంటలయింది.

అప్పుడు అతనెక్కవలసిన నర్సపూర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం అయిదు గంటలకి - రిటైరు మెంటుకి సంబంధించిన చిన్న సమస్యని పరిష్కరించుకోవటానికి నాగపూరు వెళ్లి వస్తున్నాడు. ట్రైను దిగి కనిపించిన కూలీని అడిగాడు. ''నర్సపూర్ ఎక్స్‌ప్రెస్ ఏ ప్లాట్‌ఫారం మీదకి

వస్తుంది?''

''ఒకటో నెంబరు...'' చెప్పాడు కూలీ.

బ్రిడ్జి ఎక్కి ఒకటో నెంబరుకి వచ్చాడు. చేతిలోని చిన్న సూటుకేసుతో స్టేషన్‌కి ఒక చివరగా ఉన్న బెంచీ దగ్గరకి వచ్చాడు. ఆ బెంచీ చాలా శుభ్రంగా కనబడింది. అసలు ప్లాట్‌ఫారం అంతా చక్కగా తుడిచి సర్దిపెట్టినట్లుగానే ఉంది. జనం కూడా అక్కడా అక్కడా ఉన్నారు. సమ్మర్దం లేదు. పగటివేళ విజయవాడ స్టేషనుకీ దీనికీ పోలికే లేదు అనుకున్నాడు. ఆ బెంచీమీద సూటుకేసు తలకింద పెట్టుకొని వెల్లకిలా పడుకున్నాడు. రెండు చేతులూ తలచుట్టూ పెట్టుకున్నాడు. పెట్టె చేతులకి తగులుతూ ఉంది. సన్నగా వీచే గాలి తెరలు మృదువుగా స్పృశించి పలకరించి జవాబుకోసం ఆగకుండానే తమదారిన పోతున్నాయి. తమతోపాటు తెచ్చిన పేరు తెలియని పూల వాసనల్ని పరిచయం మాత్రం చేస్తున్నాయి. పైకి చూసిన భానుమూర్తికి అపారమైన స్వేచ్ఛలాగా విస్తరించుకున్న ఆకాశం కనబడింది.

'ఈ ఆకాశం అరవైఏళ్లూ నాతోనే ఉన్నా ఇంత పరిచితంగా ఎప్పుడూ అనిపించలేదు సుమా!' అనుకున్నాడు. ఒకటా, రెండా? రోజులా? నెలలా? ఏళ్లు ఎలా గడిచాయో తెలియకుండా గడిచిపోయాయి. చదువూ ఉద్యోగమూ సంసార బాధ్యతలూ - అన్ని మజిలీలలను స్పృశిస్తూ ఈనాటికి ఈ రేవుకి రిటైర్మెంట్ అనే రేవుకి చేరుకుంది జీవన నౌక.

భానుమూర్తికి పంజరం లోంచి బయటకి వచ్చినట్లనిపించింది. ఇంక తను తన వయొలిన్‌ని దుమ్ము దులిపి పైకి తీస్తాడు. ఏనాడో పక్కన పెట్టిన తన నేస్తం వయొలిన్. సుశీలకి కూడా పాటలంటే చాలా యిష్టం. ఆమె కూడా హడావుడిగా తొమ్మిదింటికల్లా వంట చెయ్యాలన్న బాదరబందీ లేదు. ఇద్దరమూ హాయిగా ఇంటా బయటా జంట కవుల్లాగా కవితాగోష్ఠులు చేసుకోవచ్చు. గానకచేరీలు చేసుకోవచ్చు. భానుమూర్తికి ఆనందం పొంగుకొని వచ్చింది. సహజంగా కళాహృదయం ఉన్న అతని ఆనందం సన్నటి పాటగా నోటి నుంచి వెలువడింది. ''యే ఖామోషియా యె తన్‌హాయియా...ముహబ్బత్‌కి దునియా ఇత్‌నీ జవా..'' తలుపు తీయటమే తరువాయి బయటకి పరుగెత్తే ప్లాటులోని పసిపాపలాగా అతని పాట చిందులు తొక్కుతోంది. పాట ఆగింది. 'ఓహో! నేనింకా బాగానే పాడుతున్నాను సుమా!' అనుకున్నాడు. ''అన్నా తెలుగు పాటేదైనా వస్తే పాడన్నా. చాలా బాగుంది వింటూ ఉంటే'' అప్పుడు చూశాడు భానుమూర్తి. తను నర్సాపూర్ బండి గురించి అడిగిన కూలీ. తను పడుకున్న బెంచీ పక్కనే కూర్చున్నాడు పాట ఆస్వాదిస్తూ.

చిన్నగా నవ్వి అడిగాడు భానుమూర్తి ''ఏం పాడను తమ్ముడూ?''

''బృందావనమది అందరిదీ పాడన్నా. తరువాత 'సీతా కళ్యాణమే..'' రెండూ ఒకమారే చెప్పేశాడు.

మంచి శ్రోత దొరికినందుకు సంతోషించాడు భానుమూర్తి. ''తమ్ముడూ నీ పేరేమిటోగాని నువ్వు కూడా పాడాలి మరి!'' అన్నాడు.

''నా పేరు రాముడు నాకు వినటమే యిష్టం పాడటం రాదు''

''సీతాకళ్యాణం అంటే జ్ఞాపకం వచ్చింది. రేపు సాయంత్రం మల్లి పెళ్లి ఎలాగైనా వెళ్తే బాగుండును. కానీ పట్టీలు లేకుండా వెళ్లబుద్ధి అవటం లేదు'' స్వగతంలాగా అనుకున్నాడు రాముడు.

''మల్లి ఎవరు? పట్టీలు ఏమిటి? పోనీ కథ చెబుతావా? పాటకి బదులు?''


''మల్లి నాలాంటి ఇంకో కూలీ కూతురు. నాతో ఆడుతూ పాడుతూ కబుర్లూ కథలూ చెబుతూ పెద్దదై రేపు పెళ్లికూతురు కాబోతోంది. గొప్ప మనసున్న పిల్ల''

కాస్త ఆగాడు.

''మరి పట్టీలన్నావు అవేమిటి?'' కుతూహలంగా అడిగాడు భానుమూర్తి.

## డోన్ట్ కేర్

**డిల్లీ సుందరి తాప్సీకి టాలీవుడ్, కోలీవుడ్‌లలో మంచి ఆఫర్లే వస్తూ బిజీ బిజీగా వుంది. తన రెండో తెలుగు చిత్రం 'వస్తాడు నా రాజు' తనకి మరింత పాపులారిటీ తెచ్చిపెడుతుందని భావిస్తున్న తాప్సీ- తెలుగు చిత్రసీమలో తనకింత ఆదరణ లభిస్తుందని ఎప్పుడూ అనుకోలేదంటుంది. అయితే అడపాదడపా తన గురించి వినిపించే గాసిప్స్ గురించి మొదట్లో కొంచెం బాధపడినా అవిప్పుడు అలవాటైపోయింది. 'నిప్పున్నప్పుడు పొగ ఎలా వస్తుందో, సినిమా తారగా మారితే ఏదో ఓ పుకారు పుడుతూనే వుంటుంది' అంటూ పోలిక చెబుతూ పుకార్లని కొట్టిపారేస్తానంటోంది.**



"ఈ మాట మల్లికే నాకూ ఒక బంధం అన్నా, నాకూ మల్లికీ మాత్రమే కాక మా యిద్ద రికీ మరో అమ్మకీ మధ్యన కూడా. ఒక మాట..ఇది ఎప్పటి సంగతో. ఇప్పటిది కాదు. ఒక తల్లీ కూతురు కలకత్తానుంచి గుంటూరు వెళ్తూ ఈ విజయవాడ స్టేషనులో దిగారు. నేను వాళ్లని గుంటూరు బండి ఎక్కించాను. తీరా వాళ్ల టిక్కెట్లు కొనుక్కోలేదు. ఆ అమ్మకి ఒంటరిగా ప్రయాణం చెయ్యటం కొత్తనుకుం టాను. చాలా గాభరా పడిపోతోంది. నేను కొంటానులే అమ్మా అని కొనియిచ్చాను. నాకు డబ్బులిద్దామని పర్సు తీసేలోపల రైలు వెళ్లిపో యింది. మా మల్లితో చెప్తే అంది కదా 'నాకు గౌను కొనిపెట్టావనుకో బాబాయ్' తరువాత పరి కిణీలు కట్టేటప్పుడు చీరలు కట్టేటప్పుడు అప్పు డప్పుడు అంటూ ఉండేది. 'ఈ పరికిణీ నువ్వు కొన్నదే బాబాయ్. ఈ చీర నువ్వు కొన్నదే బాబాయ్' అని. అదేమిటీ అంటే, గుంటూరు వెళ్లే అమ్మకి పరుగెత్తి టిక్కెట్లు తెచ్చిపెట్టావు కదా, అందుకే నాకివన్నీ ఉన్నాయి. మనం చేసిన సాయమే మనకి మళ్లీ సంతోషం రూపంలో మన దగ్గరకు చేరుతుంది"

"కానీ పిచ్చితల్లి! దాని నాన్నా నేనూ ఇద్ద రమూ కలిసి కూడా దాని పెళ్లికి కాలి పట్టీలు వెండివి కొనలేకపోయాం. వచ్చిన సొమ్ము వచ్చి నట్లే ఖర్చయిపోతుంది. దాచటమే కుదరదు"

భానుమూర్తి పడుకున్నవాడల్లా లేచి నిటా రుగా కూర్చున్నాడు. "మేరా ఖోయా హువ రంగీన్ నజారాదేదే.." మనసులోంచి గొంతు లోంచి పైకి ఉరకబోయిన భావం అది. లేచి రాముడ్ని కౌగిలించుకున్నాడు.

"కుదిరింది రాముడూ, దాచుకున్నావు. ఆనాడు నీకు రావలసింది యాభై రూపాయలు మాత్రం అనుకున్నా ఇప్పటికి అవి అయిదు వంద లవుతాయి. నువ్వు టిక్కెట్టు కొని రైలెక్కిం చింది మా ఆవిడే రాముడూ! సాక్షాత్తూ మా ఆవిడనే! ఆహా ఆ జగన్నాటక సూత్రధారి ప్రతిభ!"

బ్రీఫ్‌కేసు తీసి అందులోంచి అయిదు వందల నోటు పైకి తీశాడు. ఈ పరిణామానికి రాముడు ఒక్క క్షణం స్తబ్దుడయ్యాడు.

"నాకూ ఇదంతా నమ్మలేనంత ఆశ్చర్యంగా ఉంది రాముడూ! కాలి పట్టీలు కొనటానికే ఇదంతా ఇలా జరిగింది. రేపే ఇయ్యి. ఇదిగో ఇది నా తరఫునుంచి, ఏమన్నా కొనుక్కోమని ఇయ్యి" మరొక అయిదు వందలు తీసి ఇచ్చాడు.

రాముడికి ఉద్వేగంతో మ్మాట రాలేదు. అయిదు నిమిషాల తరువాత అడిగాడు "అమ్మ బావుందా? అన్నా!"

సుహృద్భావన కనబడని సరస్వతీ వాహిని, భానుమూర్తి మళ్లీ రాముడిని కౌగిలించుకు న్నాడు.

"రాముడూ! ఆనాటి తర్వాత ఆమె ఆదమ రచి సుఖంగా నిద్రపోయింది లేదు. పేరైనా తెలి యని వ్యక్తిని ఎలా వెదకాలి? ఎలా పట్టుకోవాలి? ఈవేళ నువ్వూ నేనూ కలుసుకోవడం - అది కూడా మల్లి పెళ్లికి ఒక రోజు ముందు, మనం ఊహించగలిగిన విషయం కాదు; ఇప్పుడు ఎంత త్వరగా రెక్కలు కట్టుకుని ఎగిరి ఈ విషయం సుశీలకి చెబుదామా అని తొందరగా ఉంది. మల్లి పెళ్లి అయ్యాక నువ్వు నర్సా పురం తప్పకుండా రావాలి" తన అడ్రసు కాగితంమీద రాసి రాముడికిచ్చాడు భానుమూర్తి. "వస్తావు కదూ!"

వస్తానన్నట్లు తల వూపాడు రాముడు.


★ ★ ★

భగవంతుడు ఘటనా ఘటనా సమర్థుడు. అందుకే రాగరక్తిమాంచితమైన హృద యంలో నివసిస్తాడు. అపరాధ భావం తొలగిపోయిన సుశీల నిశ్చింతగా ఊపిరి పీల్చుకుంది.

"నాయనా! రాముడూ!"

"అమ్మా! టిక్కెట్లు నేను తెస్తాను" అంటూ పట్టాలకడ్డం బడి పరుగెత్తే రాముడిని, మంచి తనానికి ప్రతీకగా ఆవిడ మనో వాటికలో నిలిచిపోయిన రాము డిని, వాత్సల్యంగా తలుచు కుంది.

○



## దశ తిరిగేనా?

అదేంటోగానీ విమలారా మన్‌కంటూ ఒక్క హిట్ చిత్రం ఇంతదాకా లేదు. కానీ అవ కాశాలు అలా అలా వస్తూనే వున్నాయి. అయితే ఇటీవల వచ్చిన 'గాయం-2' పరా జయం కావడంతో ఆ చిత్రంపై ఎంతగానో ఆశప డిన ఆమెకి నిరాశే మిగిలింది. శ్రీకాంత్‌తో 'రంగ ది దొంగ', సుమంత్‌తో 'రాజ్' సిని మాలు చేస్తున్న విమలారామ న్‌కి మళ్లీ జగపతి బాబుతో జంటగా సినిమా వచ్చింది. 'చట్టం' అనే ఈ చిత్రంలో మరోసారి జగపతిబాబుకి జతకడుతోంది విమలారా మన్. ఈసారైనా ఆమెకి కలి సొచ్చి, మరిన్ని చాన్సులు వరి స్తాయేమో!